# ముంగిస కథ




**-బలివాడ కాంతారావు**

వంశధార నది ఒడ్డునే మడపాం గ్రామంలో డాక్టరు అప్పారావుగారి ఇల్లు. నదికి తూర్పున ఎత్తైన ఒడ్డు. ఆ ఒడ్డుమీదనే అతని ఇల్లు. రెండు వాసల్లో ఒకటి మిద్దెటిల్లు. రెండోది అటకమీద గడ్డినేత ఇల్లు. ప్రతి సంవత్సరం వరదల్లో ఒడ్డు కూలి పోతూందని సర్కారువారు కొండరాళ్ళ వాలుగా పేరుపు పేర్చారు. అది పేర్చాక రెండు వరదలు వచ్చినా ఒడ్డు చెక్కుచెదరలేదు.

ఈ ఏటి ఒడ్డున వేసవిలో నీలగిరిలా ఉంటుంది. శలికాలంలో చలి ఊళ్ళోకంటె హెచ్చే. అంగట నిల్చొని దక్షిణానికి పారే ఏరును చూస్తుంటే ఒళ్ళు పులకరించే ప్రకృతి దృశ్యాలు అగుపిస్తాయి. దూరాన చరిత్ర ప్రసిద్ధికెక్కిన సాలిహుండాంకొండ. ఎత్తయిన సరుగుడు చెట్లు, అరటితోటలు. మబ్బులకు మనోహరమైన రంగులను ప్రసాదించే సూర్యాస్తమయం. ఫిబ్రవరి నెలలో చీకటి రాత్రి పడమటి ఆకాశంలో మెరిసిపోతున్న శుక్రగ్రహం పరుగు, మెల్లగా దిగువ జారుతున్న ఏటి గలగలల్లో చూస్తుంటే నాట్యానికి లయ కలిసినంత అందంగా ఉంటుంది.

ఈ ఏటి ఒడ్డున ఈ ఇంట్లో ఉన్న వరయితో పాటు కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. వర్షాకాలంలో బొబ్బలు పెట్టుకుంటూ చెట్లనూ, శవాలనూ తోసుకు వచ్చిన వరద వెల్లువ పాములను కూడా జీవంతో తెచ్చేది. ఆ రాళ్ల సందుల్లో దాగున్న పాములు ఒకోసారి రాత్రివేళ ఇంట్లోనే ఉండేవి. ఒకనాడైతే ఒక పాము పైనించి పడుకునే మంచం మీదనే పడింది. ఆయుర్వేద వైద్య వృత్తితోపాటు వ్యవసాయం కూడా చేస్తున్న అప్పారావు పంటలకాలంలో ముఖ్యంగా ఇంకో ఉపద్రవాన్ని కూడా ఎదుర్కోవలసి వచ్చేది. ఎంతో పదిలంగా, భద్రంగా దాచిన ధాన్యాలను మాటికి ప్రతి సంవత్సరం ఒక పదోవంతైనా ఎలకలకూ, పందికొక్కులకూ ధారపొయ్యవలసిందే! ఈ రాళ్ల సందుల్లో దాగున్న ఎలకలూ, పందికొక్కులూ రాత్రులు వీర విహారం చేస్తూండేవి. పగలు కూడా అటకను పాలించి వాటిమీద ఉంచిన తినుబండారాలు, మిరపకాయల బస్తాలు వగైరా పిప్పిచేసేసేవి. ఈ ఉపద్రవం నించి

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము. నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము - వాటితో పోరాడి గెల్చుటకు

అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు: మారుటేరు, ప. గో. జిల్లా, (ఆం. ప్ర.)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.

బ్రాంచి ఆఫీసు: విజయవాడ బీసెంట్‌రోడ్, LIC ఆఫీసు ఎదురుగా.

మధుర పరిమళము చెందిన మా

మనోహర రిజిస్టర్డ్

రోజ్ దర్బార్ వత్తులనే ఉపయోగించండి

TRADE MARK REGISTERED No 220742

ది మనోహర పర్ఫ్యూమరీ వర్క్సు
సౌరాష్ట్రపేట .... బెంగళూరు.2A

PHONE: 29852 GRAMS: "CAPABLE"



అందమైన మీ కేశములకు శ్రద్ధ పోషణ అవసరం

బెంగాల్ కెమికల్ వారి

కాంతరిడైన్

హెయిరాయిల్

నిడుపాటి నిగనిగలాడే పట్టు వంటి మెత్తటి కురులను పెంచుటకు తోడ్పడుతుంది. జుట్టును జిడ్డు పటకుండా ఉంచుతుంది. జుట్టు రాలి పోవటాన్ని నివారిస్తుంది.

బెంగాల్ కెమికల్

కలకత్తా . బొంబాయి

కాన్పూరు . ఢిల్లీ

బయటపడ్డానికి ... ఎలుకలను చంపడానికి మనసొప్పక ... దూరాన వది లేస్తే మళ్ళీ ఆ మూషికరాజాలు రాత్రింబవళ్లు పరుగెత్తి మళ్ళీ తమ గుంపులో చేరేవి. ఎలకల మందు ఒక్కసారే పెట్టాడు. చచ్చిన ఎలకలు ముక్కి కంపు కొట్టేవి. ఇంట్లో ఉండలేకపోయేవారు. తరవాత అటకమీదనించి తెల్లని పురుగులు చచ్చిన ఎలకలనించి కింద భోంచేసేటప్పుడు రాలేవి. దానితో అతనికి భయం వేసింది. పెంచిన పిల్లి ఒకటి ఈ పందికొక్కుల సమూహానికి జడిసిపోయినట్లుంది. ఇంట్లో పడుకోదు. యజమానురాలు పడుకున్న మంచం ఇంట్లో పక్కనే పడుకుంటుంది.

డాక్టరుగారికి ఇద్దరు పిల్లలు. కొడుకు వెయ్యి మైళ్ళ దూరంలో మిలిటరీ ఆఫీసరుగా ఉంటున్నాడు. కూతురు అత్తవారింట్లో ఎనిమిది మైళ్ళ దూరంలో ఉంటూంది. వీళ్లకు ఎప్పుడు మనసు పుట్టినా ఇంటికి తాళం వేసి ఇద్దరూ ఉత్తరానికి కొన్ని పరి గజాలు నడిస్తే మర్రిచెట్టు ఉంది. ఆ ... కూర్చొని కబుర్లు చెప్పుకుంటుంటే ... ఎదురుగా ఉన్న రోడ్డుమీద ఆగితే ... దగ్గరకు వెళ్ళి ఒక రోజు ఉండటం ...

డాక్టరు ఎందరి బాధలనో కుదర్చగలిగాడుగాని ఈ ఎలకల, పాముల బాధనించి విముక్తి పొందలేకపోయాడు.

ఒకనాడు ఉదయమే ఒక ఎరకలవాడు వచ్చాడు. పేదవాళ్లను ఒక కంట చూసే డాక్టరు బాబులకు ఒక ముంగిస పిల్లను తెచ్చాడు. వాంతులతో పరిసరాలు పోయిన పెళ్లాన్ని బాగుచేశాడని ఈ అరణం.

"ఇది నా కెందుకురా?" అన్నాడు డాక్టరు.

"బాబూ, మీకు పాములు, ఎలకలు బాధ. ఇది ఇప్పుడు బల్లిపిల్లలా ఉంది. ఆరు నెలల్లో పెరిగి పెద్ద దయిపోతాది. అప్పుడు దీని మేలు మీకు తెలుస్తాది."

"పెంపుడు జంతువా ఉండటానికి ..."

"మన తరిఫీదుబట్టి ఉంటాది బాబూ. ... రోజులు ఒక గూడులో తాడుతో కట్టి పెట్టండి. ఏ పిల్లి, కుక్కా నొక్కకుండా సూడండి. పాలన్నం తింటాది. సేపపిల్లలు తింటాది. ఏదైనా తీపివస్తువు తింటాది. అప్పుడు మెడలో మూడు మువ్వలు కట్టెయ్యండి దొరా."

"మువ్వలు కడ్తే ఎలకల్ని, పాముల్ని ఎలా పడు తుందిరా? పిల్లికి గంటలు కట్టిన చందం కదురా."

"అది కాదుదొరా! మువ్వలు మోగితే ఆ ముంగిసజాతి దీనిని దగ్గిరకు చేరనివ్వవు. వెళ్లేస్తాయి. దాని కింకో గతి లేక మనిల్లు వదల్దు."

ముంగిస పిల్లను పట్టుకోడానికి డాక్టరుకు భయం వేసింది. ఆ ఎరకలవాడే మెడకు తాడు కట్టాడు. అది ఉంచడానికి వాడున్నప్పుడే ఒక డొక్కు చూశాడు. పాలన్నం ఇచ్చినా ముంగిస పిల్ల తినలేదు. కక్‌కక్ అని అరుస్తూంది.

"అది అలా అరుస్తుంటే ఎక్కడ బతుకు తుందిరా?" అన్నాడు డాక్టరు.

"తల్లినొదిలి ఉండటం కదా? రెండు రోజులు తల్లికోసరం ఏడుస్తుంది, బాబూ."

"ఎక్కడ దొరికిందిరా ఇది?"

"అదిగో,బాబూ,—ఆ రోడ్డు దిగువ మర్రిచెట్టు మీద."

"పదరా" అంటూ డాక్టరు లేచాడు. అక్కడకు ఇద్దరు వెళ్లేసరికి రెండు పెద్ద ముంగిసలు చెట్టు చుట్టూ మీదకున్న తొర్రలోనికి అదేపనిగా అరుస్తూ పరుగెత్తుతున్నాయి.

"పాపం, పిల్లను వెదుక్కుంటున్నాయి. వా కెందుకురా ఆ పాపం? తెచ్చి వదిలేద్దాం."

"వద్దు, దొరా! ఆటికి మళ్లీ పిల్లలు పుడతాయి. కోపగించుకోకుంటే ఉన్నమా టంటాను మీకు మరి పుట్టరు కదా ఆ పిల్లే పెరిగి మీకెంతో ఉపకారం చేస్తాది. అది పెంపకానికి ఎళ్లింది, దొరా. దాని తల్లీ, తండ్రీ మీరే ఇప్పుడు."

డాక్టరు ఒక్కడే తిరిగి వచ్చాడు. అప్పుడే డాక్టరు భార్య అమ్మాయమ్మ దాని గోలను కొంత పంచదార పోసిన రొట్టెముక్కనిచ్చి తగ్గించింది. రెండుమూడు రోజుల కొకసారి ఆ ఎరకల ఎండన్న వచ్చి చూసి పెంచడం విషయంలో సలహా లిచ్చిపోయేవాడు.

అమ్మాయమ్మకు వంటా పెంటా అయ్యాక ఈ ముంగిసతోనే కాలం గడిచిపోయేది. అలా చూస్తూండ గానే అది కాలి బొటనవేలంత అయిపోయింది. పది హేను రోజుల్లో దానికి డొక్కులో పెట్టే అవసరం లేకపోయింది. తాడు మెడకు కట్టే అది ఎటు తీసుకు వెళ్తే అటు తిప్పేది. చుంచుమూతి, మూతి చివర లేత ఎరుపు, ఊదారంగు శరీరం. కొండ చీపురుకట్టలా తోక, చిన్న కళ్లూ, చెవులూ, గెంతుతూ నడుస్తూంటే మువ్వలు గలగలలాడుతున్నాయి. దానికి పేరుకూడా అమ్మాయమ్మ పెట్టింది.

"బయ్యన్న ... బయ్యన్న..."

నెలరోజులకల్లా ఏ తాడు అక్కర్లేకపోయింది. పేరు పెట్టి పిలిస్తే పరుగెత్తుకు వస్తూంది. రోజుకు రోజూ తిండితో పెరిగిపోతూంది. మూడు నెలలకు చుంచెలకలా ఎదిగిపోయింది. ఇప్పుడు దాని నివాసం ఇల్లు కాదు. పెరట్లో ఉన్న కర్రడొక్కు కాదు. ఏటి ఒడ్డున రాళ్ల పేరుపులో ఒక బిలం. ఉదయం కాఫీ వేళకి బిలంనించి బయటకు వచ్చి ఆటకమీదకెక్కి గోడలమీదనించి పాకుతూ ఘల్లుఘల్లుమంటూ మెల్లగా దిగువకు దిగుతుంది. అమ్మాయమ్మ ఆ మువ్వల మోత వినగానే "బయ్యన్నా, రారా..." అని పిలుస్తుంది. దానికోసం ఒక పాతచేట గోడదగ్గిరే పరిచి ఉంటుంది. దానిమీద కూర్చొని ఒకసారి ముందుకాళ్లు రెండూ ఎత్తుతుంది. ఇడ్లీ పంచదార వెయ్యకుండా ఎదర పెడితే అలుగుతుంది. పంచదార వెయ్యగానే అంతముక్క అయిదు నిమిషాల్లో మింగే స్తుంది. మళ్లీ తిరుగు ప్రయాణం. అటు ధాన్యపు గాదెలు, ఇటు అటక, ఇంటిచుట్టూ ఒకసారి సాయుధ భటునిలా తిరిగి మళ్లీ బిలంలోనికి వెళ్లిపోతుంది.

అమ్మాయమ్మ మధ్యమ ఒకసారి ఏటి ఒడ్డుకు వచ్చి "బయ్యన్నా" అని కేకవేస్తే, ఒకసారి చాలు — ఘల్లుఘల్లున వస్తుంది. చేతిలో చేపను చూపిస్తుంది. అది ఇవ్వకపోతే ఆమె పాదాలపై నిల్చుని పైకి పాకడానికి ప్రయత్నిస్తుంది. అమ్మాయమ్మ దాన్నోసారి ఎత్తుకుని. "[illegible] బయ్యన్నా ..." అంటూ ఆ చేప కింద పడెయ్యగానే చేతిలోనించి తప్పించుకుని చేపను పట్టు కుని బిలంలోకి వెళ్లిపోతుంది.

ఈ బయ్యన్న ఇప్పుడు ఇంట్లో ఒక ముద్దు పిల్లాడు. కడుపునిండా పెట్టకపోతే వాడు ఎంతో మారాంచేస్తాడు. అమ్మాయమ్మ కాళ్లావేళ్లా పడతాడు. ఏ పని చెయ్యనివ్వడు. అదేపనిగా అరుస్తాడు. ఆమె మీదికే చెవిలో ఏదో చెబుదామని ఎగ్రబాకిపోతాడు. ఆ చిన్ని కాళ్లతో అడ్డాలలో పిల్లడు తల్లికి మూతితో, కాళ్ల చేతులతో గిలిగింతలు పెట్టినట్టు పెడతాడు.

బయ్యన్న వాళ్ల దృష్టిలో ఇంకా ఆర్నెల్ల పిల్లడే. కాని వాడు ఇంటి యజమానైపోయాడు. ఇంటి యజమాని సాధించలేక, విసిగి వదిలేసిన పనులన్నీ ఈ ఆరు నెలల యువకుడూ సాధించేవాడు. ఇంట్లో ఎలకలు లేవు. పందికొక్కు లింకెటు పారిపోయాయో? ఏ తుప్పలు పట్టేశాయో? పాము పిల్లయినా మచ్చుకు కనపడలేదు. పాము పొరలు వెతుకుదామన్నా ఏటి ఒడ్డున కనబడలేదు.

ఈ సంవత్సరం వాళ్లు ఎక్కడ, ఏది, ఎలా విడిచి పెట్టినా అలాగే ఉంటూంది. కూరగాయలు బోనె పెట్టిమీద పడేస్తున్నారు. ధాన్యం ఒకోసారి అలా నేలమీదో, బుట్టల్లోనో ఉంచేస్తున్నారు. ఏటిపై వచ్చే చల్లగాలి హాయిగా పీల్చి, వెన్నెలను తెరచాప చేసుకొని, నావలా కదిలే నీటిని చూస్తూ, ఏటి ఒడ్డున నిల్చుం టున్నా రిద్దరూ. ఒకోసారి వాళ్ల యౌవనపు రోజులు జ్ఞప్తికి తెచ్చుకుంటున్నారు. ఇదివరలో ఏ పామైనా కాళ్లకు చుట్టుకుంటుందన్న భయం లేదు.

## రాగదీపిక

### సాహితి

దీపలక్ష్మి గృహాంగణమ్ముల
దివ్యదీపుల తాండవించెను!
ప్రతి హృదంతరమందు మహదా
నంద చంద్రిక విరియబూచెను!
తెలిమతాబుల పూలజల్లులు
మందహాసము లొలకబోసెను!
చిచ్చుబుడ్డి విచిత్రకాంతులు
తొలివలపు వెన్నెలలు చిలికెను
చెలియ అందెల రవళిలో ది
గ్విజయగీతులు సందడించెను!
మొగ్గతొడిగిన సిగ్గుతో జవ
రాలి బుగ్గలు అందగించెను!
దీపసుందరి కనుగొనల నూ
తన వికాసము తొంగి చూచెను!
ఎదను వెలిగిన రాగదీపిక
ఉదయరాగమ్ములను చిమ్మెను!★

"బయ్యన్నా, రారా!" అంటే— ఈ మానవాళి పిలుపు సౌహార్దంతో, ప్రేమతో నిండి ఉంటుందని, మానవులు కరుణతో తనలాంటి జంతుజాలానికి కడుపు నింపుతారని వాడి నమ్మకం. అలాంటి పిలుపు ఆశతో అనునిత్యమూ వింటూ ఉండిన చెవులు శాశ్వతంగా మూతపడిపోయేటట్లు చేసే క్రౌర్యం కూడా మానవునిలో దాగొని ఉందని ఆ అమాయకుడికి ఎవరు ఎలా చెప్పగలరు?

అలా అంత రాత్రి మీద నిల్చునే ఇంట్లో పాపడిని పిలిచినట్టు "బయ్యన్నా, రారా..." అని పిలిస్తే ఒక్క సారి ఘల్లుఘల్లుమని మువ్వల చప్పుడు వినిపిస్తుంది. దగ్గరకు వచ్చి చుట్టూ ఇద్దరికీ నమస్కరిస్తున్నట్లు ప్రదక్షిణంచేసి తలఎత్తి ఒక్కసారి చూసి అమ్మాయమ్మ పాదంపై కూర్చుంటాడు. ఆమె బయ్యన్నను చేతితో తీసుకుని భుజంమీద కూర్చోబెట్టుకుంటే ఆ మూతితో ఆమె బుగ్గ నిమురుతాడు. "వెళ్లిపో. బయ్యన్నా, నీ గూటికి" అంటే మళ్లీ ఘల్లుఘల్లు మంటూ వెళ్లిపోతాడు.

ఒకనాటి తెల్లవారుఝామునే డాక్టరు ఇంటిముందు గంభీరంగా భైరవయ్య చేతితో కర్రతో నిల్చున్నాడు. వాడు వీళ్లకు దూరపు చుట్టం. వీళ్లకు వాడికంటే జరుగుబాటు హెచ్చని కన్ను కుట్టుకుంటున్నాడు. ఏదో సాకుతో వీళ్లమీద విరుచుకుపడ్డానికి ఉరుకుతూం టాడు. కోపంతో భయంకరుడై పోతాడు. మాంచి పొంకంతో మెలితిరిగిన వల్లని బొద్దుమీసాలపై నిమ్మకాయలు నిలబెట్టగలనంటాడు. పెరిగిన జుత్తుకు వంకీలు తిప్పి వెనక్కి వదిలాడు.

వాకిట అయిదు చచ్చిన కోడిపిల్లలను విసిరి "చూడు, మీ బయ్యన్న పని" అని హుంకరించాడు.

"ఏమైం"దన్నాడు డాక్టరు.

"నే చెప్పాలా? రాత్రి బయ్యన్న ఈ కోడిపిల్లల్ని నొక్కేసింది."

"ఎవరు చూశారు?"

"దీనికి సాక్ష్యం కావాలా?"

"నీవు కళ్లెర్రజేస్తే పనికిరాదు. అనవసరంగా మా బయ్యన్న మీద నేరం మోపక. అలాంటి పని చెయ్యడు. ఎవరో పిలిచి వేస్తే తింటాడు. అంతే."

"నీకు సాక్ష్యమే కావలిసివే వస్తే తెస్తాను."

వాడి పొరుగునుంచే సాక్ష్యం తెచ్చాడు. గడపలో మన్న కోడిపిల్లల్ని హతమార్చింది మీ బయ్యన్నేనని చెప్పగానే ఇది దొంగ సాక్ష్యమని కేకలేశాడు.

"పిటి ఖరీదు, పది రూపాయలు. ఇచ్చేయి."

"అనవసరంగా నేనెందు కివ్వాలి? మా బయ్యన్న పీకలు కొరికే పిచుడు కాడు. నేను ఒక్క దమ్మిడీ ఇవ్వ నంటే ఇవ్వను."

"సరే! పెద్దింటివాడివి. పసిమితో ఎగురుతున్నావు. వాకు నష్టం వచ్చింది. నీకు కాదుకదా! ఈ కోళ్ళ వాళ

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక




అధునాతన ఉక్కు ఫర్నిచరు
తయారు చేయువారు :
లల్లూరాం అండ్ కంపెనీ
హెడ్డాఫీసు : విజయవాడ-1. బ్రాంచి : మద్రాసు

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు :
పాంచాల్ సేల్సు కార్పొరేషన్,
ఏలూరురోడ్, విజయవాడ–2. రాజారంగయ్యప్పారావువీధి, విజయవాడ–1.
బ్రాంచి : 1065–A, తిరువళ్ళియూర్ హైరోడ్, మద్రాసు-19.

లల్లూరాం ఫర్నిచరు ఇచ్చటకూడా దొరకును :
చీరాల : మూర్తి ట్రేడర్సు, విజయపురి : బృందావన్ స్టోర్సు, తాడేపల్లిగూడెం : దారపు వాగేశ్వరరావు, తణుకు : కృష్ణప్రసాద్ ఏజన్సీస్, గుంటూరు : గిఫ్ట్సు కార్నర్, నెల్లూరు : మిత్రా ఏజన్సీస్, మద్రాసు : మీరా మెటల్ కార్పొరేషన్, తిరుపతి : పి. వంజీవరెడ్డి అండ్ కంపెనీ, చిత్తూరు : ఇ. అరుణాచల మొదలియార్, మద్రాసు : సరోజ ఏజన్సీస్, మదురై : రాజీ ఫర్నిచర్సు, సేలం : నేషనల్ ఏజన్సీస్, ఎర్నాకులం : జవహర్ ఏజన్సీస్, [illegible] : జాకబ్ అండ్ జాకబ్, చిదంబరం : ఎస్. ఎస్. ఎ. దశరథశెట్టి.

హక్కయినవి కాపాడుకుంటాము" అంటూ ఆ కోడి పిల్లలను ఏట్లోకి విసిరేశాడు. ఇట్టే ఎగురుతున్న గెద్దలు అందుకున్నాయి. వాటిలో అవి వెంట తరుముకున్నాయి.

కోపంతో ఇంట్లోకి వచ్చిన డాక్టరుతో భార్య అంది: "వాడు క్రూరుడండీ. పోనీ, కొంతలో కొంత ఇచ్చి సముదాయించలేకపోయారా?"

డాక్టరు ఉస్సుమన్నాడు. "వెధవ, అనవసరంగా మన బయ్యన్న మీద నిందలేస్తే పడతామా? అది అక్కడకు వెళ్ళింటే ఘల్లుఘల్లుమని శబ్దం వినపడేది కాదా? ఆ పెట్టె అరిచేది కాదా? పిల్లలు లేచేవాళ్ళు కారా?"

భైరవయ్య ఇంటికి పోయి [illegible] దగా "పోయింది పోన్లే. మనం ఔనంటే ఆ పెద్దోడు కాదంటున్నాడు. వాడి కడి తిన్నన. మనకి కావలసింది జాగ్రత్త. మిగతా కోడిపిల్లల్ని జాగ్రత్తగా చూడు. ఇంట్లో ముయ్యి. మనం వీథిలో పడుకుందాం."

పది రోజులు గడిచిపోయాయి. డాక్టరు దగ్గరకు మందుకి వచ్చాడు భైరవయ్య. డాక్టరు పైసా పుచ్చుకోకుండా మందిచ్చాడు. కోడిపిల్లల ఊసే మరిచిపోయారు.

పట్నంలో కూతుర్ని చూడ్డానికి డాక్టరూ, [illegible] ఉదయమే బయలుదేరారు. ఇల్లుకు తాళంవేశారు. పెరటి డొక్కులో పాలన్నం గిన్నెలో పెట్టి "బయ్యన్నా, మధ్యాహ్నం తినరా, పట్నం వెళ్ళి సాయంత్రానికి తిరిగి వచ్చేస్తాం ఇల్లు జాగ్రత్త" అంటూ అమ్మాయమ్మ చెప్పి మరీ వెళ్ళింది.

బయ్యన్న వాళ్ళ వెంట వద్దన్నా వచ్చాడు. ఇద్దరూ మర్రిచెట్టుకింద బస్సుకోసం కూర్చుంటూనే ముంగిస అరుపులు విన్నారు. ఆత్రంగా తిరిగి చూసేసరికి ఒక ముంగిస కాదు — బయ్యన్నకాక మరి రెండు ముంగిసలు. ఆ రెండు ఆ చిన్న చెవులు రిక్కించి కోపంతో అరుస్తున్నాయి. బయ్యన్న దారి కడ్డమయ్యాయి. బయ్యన్న వాటిని చేరాలని ఆత్రపడుతున్నాడు.

"అవిగో అవే, ఆ రెండు బయ్యన్న అమ్మా, నాన్నా" అన్నాడు డాక్టరు. ఇద్దరూ వింతగా చూస్తున్నారు. ఆ రెండు బయ్యన్నమీద ఉరకడానికి సిద్ధమౌతున్నాయి. బయ్యన్న కులంనుంచి వెలివేసిన మనిషిలా ఉన్నాడు.

"చంపగలవండీ. వాటిని తోలండి" అంది భార్య. వాటిని అదిలించి "రారా, బయ్యన్నా" అంటే మెల్లగా మూతి వంచుకుని అమ్మాయమ్మ దగ్గరకు వచ్చి పాదం మీద పడుకున్నట్టు వంగిపోయాడు. ఆమె ఎత్తుకొనగానే మూతి దగ్గర మూతిపెట్టి మెల్లగా అరుస్తున్నాడు.

"మీ అమ్మా, నాన్నా నిన్ను రానివ్వలేదని ఏడుస్తున్నావా? మేం ఉన్నాం కదరా ... నీ అమ్మను నేను, అరుగో, మీ నాన్న ... వెళ్ళు ఇంటికి—ఇంట్లో నీవు లేకపోతే శత్రుమూకలు దాడిచేసేస్తాయి. వెళ్ళు, నాయనా ... వెళ్ళరా." అమ్మాయమ్మ ఒక ముద్దు పెట్టుకుని అంతదూరం వెనక్కు వచ్చి విడిచిపెట్టింది. రాను రాను ఘల్లుఘల్లుమనే శబ్దం దూరమై[illegible] ఇంతలో బస్సు వస్తోంది. డాక్టరు పిలు[illegible] తిరిగి రోడ్డువైపుకు పరుగెత్తింది. తిరి[illegible] బయ్యన్న ఇంటివైపుకు అంతా నడిచా[illegible]

... ఒకసారి తిరిగి ... ...లో కూర్చున్నాడు.

పది గంట అయింది. ఇంకా పాలన్నం తినటానికి సమయం కాలేదు. ఆ సమయం వస్తే గంటలు ఉన్నట్లు మరీ వెళ్తుంది. "బయ్యన్నా, రారా..." అన్న పిలుపు ఒకసారి వినిపించి వచ్చి చూశాడు. మళ్ళీ పిలుపు. భైరవయ్య ఒడ్డులో నిల్చున్నాడు. వీధిలో ఎవ్వరూ లేరు. దగ్గరగా ఏటిలో ఎవ్వరూ లేరు.

"... బయ్యన్నా ... ఇదిగో చేప ... రారా ... ..."

... మాత వినిపించింది. చెంగుచెంగున రాళ్ళన్నీ ఎగ్గ్రబాకింది. భైరవయ్య చేతిలో చేప చూశాడు. కొద్దిగా జరిగాడు భైరవయ్య. ఒక్కసారి "నీకోసం చేప తెచ్చానురా ... బయ్యన్నా, రారా..." అన్నాడు.

కొద్దిగా ఎక్కుతూ... కాస్త ముందుకు వస్తూ, మళ్ళీ మూల దాగుంటూ ... మళ్ళీ ఒక సారి చూసి... మళ్ళీ మందారచెట్టుచాటున దాగుంటూ అతని గొంతుక విని చివరకు వాకిటలో చేపను పసికట్టేశాడు బయ్యన్న.

అందుకోడానికి ఘల్లుమని శబ్దంచేస్తూ ఉరికాడు. ఎదురుగా ముసకాలకర్ర పట్టుకుని మీసం తిముడుతూ నిల్చున్న భైరవయ్య ఒక్కసారి కర్రెత్తి దభీమని బయ్యన్న శరీరం మీద వేశాడు. బయ్యన్న ఒక్కసారి అరిచి "వద్దు! వద్దు! నేనేం పాపం ఎరగ"నన్నట్లు ఆ మూతి ఎత్తాడు. "నీకో నమస్కారం. నన్ను అనవసరంగా చంపకు" అన్నట్లు ఆ ముందుకాళ్ళు రెండూ లేపున్నాయి. మళ్ళీ దభీమని ఇంకోదెబ్బ. బయ్యన్న కిలకిలా ఉన్నుకుంటున్నాడు. మరి రెండు దెబ్బలతో ఆగిపోయాడు.

భైరవయ్య తోకపట్టుకుని ఎత్తాడు. నోటివెంబడి రక్తం కారుతూంది. ఆ చిరుపళ్ళు కనిపిస్తున్నాయి. మనుషులను చంపగలిగే విషసర్పాలను కొరికి కొరికి ముక్కముక్కలు చెయ్యగలిగిన పళ్ళవి. పామును చూడగానే వీరావేశంతో గంతి దెబ్బలాడగల కాళ్ళవి. తెలేసి ఉన్నాయి. అంత చిన్న కళ్లయినా ఎలకల మందలను, పందికొక్కుల మూకలను గడగడలాడించేవి. అలాంటి కళ్ళు మూతబడినాయి. "బయ్యన్నా, రారా" అంటే ఈ మానవాళి అరుపంతా సౌహార్ధం, ప్రేమతో నిండి ఉంటుందని, వాళ్ళ కరుణతో తనలాంటి జంతుజాలానికి కడుపు నింపుతారని ఆశతో ఆ పిలుపు వింటుండిన చెవులు శాశ్వతంగా చెముడయ్యాయి.

భైరవయ్య వీరావేశంతో ఆ తోక పట్టుకుని బలం అంతా ఉపయోగించి పారుతున్న ఏటిలోనికి బయ్యన్నను విసిరేశాడు. కింద రక్తం పడిన జాగాలో మన్నంతా ఎత్తి ఏటిలో పారేశాడు. ఏమీ తెలియనట్టు ఏటికి పోయి కాళ్ళు చేతులు కడుక్కున్నాడు.

బయ్యన్న శవం ఏట్లో కొట్టుకుపోయింది. కుళ్ళిపోలేదు. ఒక ఒడ్డుకు చేరింది. ఒక ఆకలిగొన్న గద్దకు ఆహారమయింది.

సాయంత్రం. ప్రొద్దుకుంగకుండానే ఉదయం పశువులను తోలుకు వెళ్ళిన పసివాడు తిరిగి వచ్చాడు. ...ం నించి డాక్టరూ, అమ్మాయమ్మా తిరిగివచ్చారు. బయ్యన్నకు తినే వస్తువులు ఇష్టమని, ఎండుచేపలు ... ఇష్టమని అమ్మాయమ్మ అవే కొనుక్కొచ్చింది. ఇంటికి రాగానే ముందు బయ్యన్న తిన్నాడో లేదో అని పెరటి డొక్కులో చూసింది. పాల అన్నం అలాగే ఉంది.

"చూడండి, మన బయ్యన్నకు ఎంత దర్జాయో! చెప్పి మరీ వెళ్ళినా — తినలేదు."

"నీవు దగ్గిర ఉండి తినిపిస్తేగాని తినడే."

సంచిలోని ఒక ఎండు చేపను తీసుకుని, అమ్మాయమ్మ ఏటి ఒడ్డుకు వచ్చింది.

"బయ్యన్నా, రారా... నీ కిష్టమైనది తెచ్చాను రా... రారా ... నాయనా .. రారా..." పిల్చింది. మళ్ళీ మళ్ళీ పిల్చింది. చీకటి పడ్డవరకూ పెరట్లో, అంగట, ఇంట్లో ప్రతిచోటా పిల్చింది.

"ఎక్కడ తప్పిపోయాడో, ఇంటికి తెచ్చి దిగబెట్టకుండా మధ్యను వదిలి వచ్చేశాను. ఆ పాడు బస్సు అంతసేపు రానిది, అప్పుడే వచ్చేయాలా? తోవలో ఏ కుక్క నొక్కేసిందో, ఏ పిల్లి పట్టేసుకుందో, ఆ రెండు ముంగిసలు వచ్చి దానిమీదా దపడ్డాయేమో?"

అంత చీకట్లోకూడా మొగుడితో కలిసి మఱ్ఱిచెట్టు వరకు కేకలు వేసుకుంటూ వెళ్లింది. పిల్చింది. తిరుగుతూ ఎన్నో విధాల పిలిచింది.

ఇంటికి వచ్చినా వంట లేదు. నోట్లో మంచినీళ్ళైనా పొయ్యలేదు. రాత్రంతా జాగరం చేసింది. మధ్యన లేచి వచ్చి ఏటి ఒడ్డున "నాయనా, బయ్యన్నా, నీకు తీపితీపి మిఠాయి తెచ్చానురా! నీ కిష్టమైన చేపలు తెచ్చామురా! రారా ... నాయనా, రారా..." అని పిలిచింది.

తెల్లవారినా ఆ ఘల్లు ఘల్లు శబ్దం వినపడలేదు. ఉదయమే తలకు స్నానంచేసి దేవుడి గదిలో గంటసేపు కూర్చొని నా బయ్యన్నను నా కియ్యమని మొక్కింది. నలుగురిచేత వెతికించింది. వాడు దొరికితే పూజలు పునస్కారాలు చేస్తానంది.

రెండు రాత్రుల్లు గడిచిపోయాయి. బయ్యన్న జాడ తెలియలేదు. మూడో రాత్రి అటకపైన చప్పుడయింది. ఆత్రంగా లేచింది. అది ఘల్లుఘల్లుమన్న శబ్దం కాదు. పటుక్కు పటుక్కుమని శబ్దం వినిపిస్తూంది. లైటెత్తి చూస్తే ఇదివరలా బాహాటంగా వదిలేసిన ధాన్యాన్ని ఎలకలు నమలంచేస్తున్నాయి. వాటిని తోలాలన్న మనస్సైనా పుట్టలేదు.

ఇప్పటికీ చేపలు కొంటే ఇది బయ్యన్నకని ఒకటి ఉంచుతుంది. ఒక కాగితంపై ఆ బయ్యన్న బొమ్మ గీసి కత్తిరించి, మెడను మూడు మువ్వలు కట్టి ఆ డొక్కులో ఉంచుతుంది. గాలికి కదిలితే ఆత్రంగా వెళ్లి చూస్తుంది. పాలు కలిపిన అన్నం ఆ డొక్కులో పెడుతుంది. ఏ పిల్లులో పాలు కలిపిన అన్నం తింటే అది బయ్యన్నే తిందేమోనని భ్రమపడుతుంది.

బయ్యన్న ఎక్కడో బతికి ఉన్నాడని, ఎవరో ఇనుప గొలుసుతో కట్టేశారని, ఆ గొలుసు పటుకు పటుకుమని నమిలి, తెంపుకుని తనను చూడటానికి ఎప్పటికైనా వస్తుందని అమ్మాయమ్మ విశ్వాసం.

ఒకనాడు ఉదయం. పొద్దు కాస్త మీదికి లేచింది. భైరవయ్య ఇంట్లోనించి కోడిపిల్లలను వదిలాడు. పెట్టతో పిల్లలు ముందుకు కదిలి ఏటి ఒడ్డుకు వెళ్లాయి. డాక్టరు ఇంటి ఎదర ఏటి అది. చింతచెట్టు కింద ఏటి ఒడ్డులో రాలిన గింజలను కోళ్లపిల్లల సమూహం ఏరుకుంటున్నాయి. బయ్యన్న బాధ తప్పింది కున్నందుకు భైరవయ్య మురిసిపోతూ ఇంక, కోళ్ళను ఆ రాత్రినించి అరుగులమీద విడిచిపెట్టినా భయం లేదనుకున్నాడు. అంత శ్రమపడి పిల్లలు చేసిన ఆ కోడి పిల్లల రంగుల వేపు చూసి మురిసిపోతున్నాడు. ఇందులో నిత్యం గుడ్లు పెట్టే పిల్లలు, కోళ్ళ పందానికి పనికి వచ్చే పుంజులను బాగా త... అనుకున్నాడు.

మాత

భగవంతుడు సర్వాంతర్యామి కాలేదు కనుక మాతలను సృష్టించాడు.

— యూదు సామెత

సువర్ణం

మూర్ఖుని లోపాలు లోకానికి కనిపించకుండా చేసే అడ్డు వంటిదే సువర్ణం.

— ...

అలా అతను చూస్తుండగానే తన కళ్ళనె నమ్మనట్లు ఒక ముంగిస — బయ్యన్నకంటె మరీ పెద్దది, భీకరమైంది. లేతనలుపు రంగుది — కోడిపిల్లలపై ఉరుకుతూ ఒకదాన్ని పట్టుకుంది. భైరవయ్య పరుగెత్తి వెంట తరిమాడు. రాళ్లలో ఏ బిలంలోనికి పోయిందో ఎంత వెదికినా దొరకలేదు. తిరిగి మెల్లమెల్లగా అడుగులువేసుకుంటూ కోళ్లను ఇంటివైపు తోలుకుని పెళ్ళాంతో కోళ్లను ముయ్యమని చెప్పాడు.

భైరవయ్య మంచం ఎక్కాడు. తన కర్రతో కొడుతుండగా, నేరం ఎరగని అమాయకమైన బయ్యన్న ఎత్తిన మూతి, జోడించిన చేతులు, అదో మానవుడుగా 'నాదేం తప్పులేదు. నన్ను చంపకు...చంపకు' అని. నిండా ప్రాణంపై ఆశతో గగ్గోలు పెట్టుకున్నట్లు తోచి, ఆ దృశ్యాన్ని మనసునించి చెరుపుకోలేక నడుం జార్చేసుకున్నాడు. ★

అశోక

ఆంగ్లేయబోధిని

పిన్నలకు, పెద్దలకు ఉపయోగకరము, అక్షరాభ్యాసము రానివారు కూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాలబాలికలకు చాలా సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ, పలుకరీతి తెలుగులో వ్రాయబడి యున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట, సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలుగల పుస్తకం వెల: రు. 6-00 పోస్టేజి ...

బాలసరస్వతి బుక్ డిపో,

మద్రాసు - 1.